ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 09.07.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్-రష్యా దేశాల మధ్య సంబంధాలు రానున్న సంవత్సరాల్లో మరింత పటిష్టమవుతాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు.
2. తన మూడవ పదవీకాలంలో ప్రభుత్వం భారత ప్రపంచంలో మూడవ అతిపెద్ద అర్ధ వ్యవస్థగా నిలబెట్టాలని భావిస్తుందని ప్రధానమంత్రి చెప్పారు.
3. సహకార విద్యా వ్యవస్థ నిర్మాణానికి రాష్ట్రాలు-కేంద్రపాలిత ప్రాంతాలు కలిసి పనిచేయాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ పిలుపునిచ్చారు.
4. ఖాదీ గ్రామీణ పరిశ్రమల అమ్మకాలు 2023-24 సంవత్సరంలో తొలిసారి లక్షా 55 వేల కోట్ల రూపాయలు దాటిపోయాయి.

**FUR REV PM :**భారత రష్యా దేశాల మధ్య సంబంధాలు రానున్న సంవత్సరాల్లో మరింత పటిష్టమవుతాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తో ఈరోజు సమావేశం జరిపిన సందర్భంగా మాట్లాడుతూ .. మో దీ పదేళ్ల కాలంలో తాము 17 సార్లు సమావేశం అయ్యామని, గత పాతిక సంవత్సరాల్లో 22 ద్వైపాక్షిక సమావేశాలు జరిగాయని చెప్పారు. రెండు దేశాల మధ్య ఉన్న సంబంధాల గాఢతను ఈ సమావేశాలు ప్రతిఫలిస్తున్నాయని ఆయన అన్నారు. గత 40 50 ఏళ్లుగా భారత్ ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటుందని మాస్కోలో ఉగ్రవాద దాడి జరిగినప్పుడు అది కలిగించే ఆవేదన విఘాతాన్ని తాను అర్థం చేసుకోగలరంటూ నరేంద్ర మోదీ అన్ని రకాల ఉగ్రవాదాన్ని ఖండించారు . గత ఐదేళ్లలో ప్రపంచం వివిధ రకాల సవాళ్లు ఎదుర్కొంటుందని , ముందు కోవిడ్ 19 మహమ్మారి వల్ల ఆ తర్వాత వివిధ యుద్ధాల వల్ల క్లిష్ట పరిస్థితి ఏర్పడిందని మో దీ అన్నారు. భారత రష్యా సహకారం పట్ల హర్షం ప్రకటిస్తూ ఆయన భారత రైతులు వినియోగదారులకు ఈ బంధం ఎంతగానో తోడ్పడిందని అన్నారు. ఇంధనానికి సంబంధించి ప్రపంచంలో సంక్షోభం నెలకొన్న సమయంలో రష్యా భార త్ కు సహాయం అందించిందని, దీనివల్ల సామాన్య మానవుల పెట్రోల్ డీజిల్ అవసరాలు తీర్చగలిగామని ప్రధానమంత్రి అన్నారు. భారత రష్యా దేశాల మధ్య ఇంధనానికి సంబంధించిన ఒప్పందం వల్ల అంతర్జాతీయ మార్కెట్లో

స్థిరత్వం సాధ్యపడిందన్న విషయాన్ని ప్రపంచం అంగీకరించాలని మో  దీ చెప్పారు.  అంతకుముందు మాస్కోలో భారతీయ సంతతికి చెందిన వారిని ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆయన తన మూడవ పదవీకాలంలో ప్రభుత్వం భారత్ ని  ప్రపంచంలో మూడవ అతిపెద్ద అర్థ వ్యవస్థగా నిలబెట్టాలని భావిస్తుందని చెప్పారు. భారత్ ఈనాడు ఎటువంటి లక్ష్యాలను నిర్దేశించుకున్నా నెరవేర్చి తీరుతోందని ఆయన చెప్పారు . మూడవసారి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత భారతీయ సంతతికి చెందిన వారిని తాను కలుసుకోవడం ఇది మొదటిసారి అని ఆయన చెప్పారు . మూడు రెట్లు బలంతో నూ మూడు రెట్లు వేగంతోను ఈ పదవి కాలంలో పనిచేస్తామని , తాము ప్రతిజ్ఞ చేస్తామని మో దీ అన్నారు. భారత్ ఈనాడు ప్రపంచానికి అత్యంత విశ్వసనీయమైన డిజిటల్ లావాదేవీల నమూనా అందిస్తోందని సామాజిక రంగంలో అత్యుత్తమమైన విధానాల ద్వారా పౌరులను సాధికారులను చేస్తోందని ఆయన అన్నారు. గత పది ఏళ్లలో భారత్లో అభివృద్ధి సాధించిన వేగం చూసి ప్రపంచం అచ్చరువు చెందుతుందని మన దేశానికి వచ్చిన వారందరూ భారత్ పరివర్తనం చెందుతోందని ధ్రువీకరిస్తున్నారని మోదీ అన్నారు. భారత్లో మార్పు అనేది కేవలం వ్యవస్థ మౌలిక సదుపాయాలోనే కాకుండా ప్రతి పౌరుడు ముఖ్యంగా యువజనుల ఆత్మవిశ్వాసంలో ప్రతిబింబిస్తోందని మోదీ అన్నారు. భారత రష్యాలు భుజం భుజం కలిపి ముందుకు నడవడంతో భౌగోళిక సౌభాగ్యానికి కొత్త శక్తి లభిస్తోందని రష్యా అధ్యక్షుడు పుతిన్ రెండు దేశాల మధ్య సంబంధాలను పటిష్టం చేసేందుకు నాయకత్వ పటిమను ఉపయోగిస్తున్నారనీ అన్నారు. భారత్ శాంతి సంభాషణలు దౌత్యం గురించి మాట్లాడినప్పుడు మొత్తం ప్రపంచం శ్రద్ధగా ఆలకిస్తుందని ఆయన అన్నారు. **Kazan Yekaterinburg** నగరాల్లో కొత్త దౌత్య కార్యాలయాలు ఏర్పాటు చేయాలని భారత రష్యా దేశాలు నిర్ణయించాయని దీనివల్ల రెండు దేశాల మధ్య ప్రయాణం వాణిజ్య సంబంధాలు మెరుగవుతాయని మోదీ చెప్పారు.**(NSD)**

**PRADHAN – EDUCATION:** సహకార విద్యా వ్యవస్థ నిర్మాణానికి  రాష్ట్రాలు-కేంద్రపాలిత ప్రాంతాలు కలిసి పనిచేయాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ పిలుపునిచ్చారు. ఈరోజు ఢిల్లీలో విద్య , అక్షరాస్యత శాఖ నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. వచ్చే ఐదేళ్లకు గానూ పాఠశాల విద్య, సమగ్ర అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికపై ఈ సందర్భంగా చర్చించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యమైన వికసిత్ భారత్ సాధించడంలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని కేంద్రమంత్రి పేర్కొన్నారు.  ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలు కలిసి పనిచేయాలని చెప్పారు నూతన విద్యా విధానం అమలు అనేది భారత్ ను విజ్ఞాన రంగంలో సూపర్ పవర్ గా నిలబడుతుందని నాణ్యమైన విద్య అందరికీ

సమానంగా సమూలంగా అందేలాగా దోహదం చేస్తుందని ఆయన చెప్పారు భారతీయ భాషల్లో విద్య గురించి మాట్లాడుతూ 2020 నూతన విద్యా విధానం మాతృ భాషలో విద్యాభ్యాసం ప్రాముఖ్యత గురించి ప్రత్యేకంగా పేర్కొందని వివరించారు. **(NSD)**

**MUTUAL FUNDS:** గత నెల మ్యూచువల్ ఫండ్స్ లోకి ఎక్కువ పెట్టుబడులతో ఈక్విటీ మార్కెట్లో కొత్త రికార్డు నెలకొంది 40, 608 కోట్ల రూపాయలు గత నెల పెట్టుబడి రావడంతో కొత్త రికార్డు నెలకొల్పారని వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలియజేసింది. ఈ ఏడాది మే నెలతో పోలిస్తే జూన్ మాసంలో ఈక్విటీ పెట్టుబడులు 17 శాతం మేరకు పెరిగాయి 11 కొత్త ఫండ్ ఆఫర్ల ద్వారా మ్యూచువల్ ఫండ్లు 15 వేల రెండు వందల 27 కోట్ల పెట్టుబడులు గడించాయి. **(NSD)**

**INDIA-UAE JDCC:** భారత్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ సంయుక్త రక్షణ సహకార కమిటీ 12వ సమావేశం ఈరోజు అబుదాబిలో ముగిసింది. రెండు దేశాల మధ్య రక్షణ సంబంధాలను మెరుగుపరిచేందుకు కీలకమైన ఈ సమావేశంలో భారత ప్రతినిధి బృందానికి సంయుక్త కార్యదర్శి అమితాబ్ ప్రసాద్ నేతృత్వం వహించారు యునైటెడ్ ఎమిరేట్స్ ప్రతినిధి బృందానికి బ్రిగేడియర్ జనరల్ స్టాఫ్ జమాల్ ఇబ్రహీం మొహమ్మద్ అల్మారుకి నేతృత్వం వహించారు. రక్షణ సంబంధాల మెరుగుదల శిక్షణ విషయంలో సహకారం సంయుక్త సైనిక విన్యాసాలు రక్షణ పారిశ్రామిక భాగస్వామ్యాలు పరిశోధన అభివృద్ధి మొదలైన రంగాలకు సంబంధించి ఇరు పక్షాలు చర్చలు జరిపాయి. ప్రాంతీయ భద్రత , ముఖ్యంగా సముద్ర భద్రత గురించి ఈ చర్చల్లో ప్రస్తావనకు వచ్చింది. రక్షణ సహకారానికి సంబంధించిన ఈ కమిటీ సమావేశంతో పాటు రెండు దేశాల నౌకా దళాలు సైనిక దళాల మధ్య కూడా వేరువేరుగా సమావేశాలు జరిగాయి. **(NSD)**

**KHADI – SALE**: ఖాదీ, గ్రామీణ పారిశ్రామిక ఉత్పత్తుల అమ్మకాలు మొట్టమొదటిసారిగా 2023-24లో లక్షా 55 వేల కోట్ల రూపాయలను అధిగమించాయి. ఖాదీ, గ్రామీణ పారిశ్రామిక ఉత్పత్తుల కమిషన్ - KVIC చైర్మన్ మనోజ్ కుమార్ ఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో దీనిపై ఓ ప్రకటన చేశారు. 2013-14కు గాను ఖాదీ ఉత్పత్తుల అమ్మకాలు 31 వేల కోట్ల రూపాయలు మాత్రమే ఉన్నాయని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో KVIC- ఉత్పత్తి, అమ్మకాలు, ఉపాధి కల్పన అంశాల్లో కొత్త రికార్డు స్థాపించిందని మనోజ్ కుమార్ అన్నారు. ప్రధాన మంత్రి బ్రాండ్ అయిన శక్తి ప్రజల్లో ఖాదీ పట్ల నమ్మకాన్ని పెంచిందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో అత్యధిక ఉపాధి అవకాశాలను కల్పించడమే KVIC లక్ష్యమని తెలియజేశారు. **(NSD)**

**NHRC- CHILD RESCUE**: దేశ రాజధాని ఢిల్లీలో వాయువ్యప్రాంతంలో ఫ్యాక్టరీల నుంచి 23 మంది బాల కార్మికులను కాపాడినట్లు వచ్చిన మీడియా కథనాలపై జాతీయ మానవ హక్కుల కమిషన్ ఢిల్లీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పోలీస్ కమిషనర్ కు నోటీసులు జారీ చేసింది. 9 మంది బాలికలు 14 మంది బాలురను ఫ్యాక్టరీల నుంచి కాపాడారన్న మీడియా కథనాలపై రెండు వారాల్లో స్పందించాలని ఆదేశించింది. బాల కార్మిక నియంత్రణ నిషేధ చట్టంలో నిబంధనల ప్రకారం ఎటువంటి చర్యలు తీసుకున్నారు ఢిల్లీ కలెక్టర్ తెలియచేయాలని కూడా కమిషన్ ఆదేశించింది. ముఖ్యంగా పిల్లల పునరావాసం వారి కుటుంబాలకు తిరిగి అప్పగింత విషయాల్లో తీసుకున్న చర్యలు చట్టపరమైన చర్యలపై నివేదిక సమర్పించాలని ఎన్.హెచ్.ఆర్.సి ఆదేశించింది. దీనితోపాటు ఢిల్లీలో పారిశ్రామిక వాడల్లో బాల కార్మికుల సంఖ్యకి సంబంధించిన వివరాలు కనుగొనేందుకు ఒక సర్వే నిర్వహించాలని కూడా కమిషన్ ఆదేశించింది మీడియా కథనాలను స్వచ్ఛందంగా పరిగణనలోకి తీసుకుని జాతీయ మానవ హక్కుల కమిషన్ ఈ ఆదేశాలు జారీ చేసింది. **(NSD)**

**ASSAM-FLOOD REVIEW**: వరదలతో అతలాకుతలమైన అసోంలో సహాయక , పునరావాస చర్యల కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ త్వరలోనే ఒక ప్యాకేజీని ప్రకటిస్తారని కేంద్ర విద్యుత్ , గృహ నిర్మాణ , పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ తెలిపారు. ఈశాన్య రాష్ట్రాల విద్యుత్ , పట్టణాభివృద్ధి శాఖ మంత్రులతో గౌహతిలో జరిగిన సమీక్ష సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వరద బాధితులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని లాల్ హామీ ఇచ్చారు. అసోంలో వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కొన్ని బృందాలు పనిచేస్తున్నాయని , త్వరలోనే ప్రధానమంత్రి సహాయక ప్యాకేజీ ప్రకటిస్తారని ఆయన వివరించారు. మరో పక్కన ఉత్తరాఖండ్ లో ఉద్ధం సింగ్ నగర్ ప్రాంతంలో వరద ప్రభావిత ప్రాంతాలను ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఈరోజు హెలికాప్టర్ ద్వారా సందర్శించారు. ఉద్ధం సింగ్ నగర్ చంపవత్ జిల్లాల్లో అనేక ప్రాంతాల్లో నీరు నిలిచిపోయింది ఈనెల 7 8 తేదీల్లో కురిసిన భారీ వర్షాల వల్ల చిక్కుకుపోయిన 1400 మందిని రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఇలా ఉండగా , దేశంలో రానున్న నాలుగు రోజుల్లో మధ్య ఈశాన్య తూర్పు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది పశ్చిమ బెంగాల్లో హిమాలయ పర్వత సానువుల దిగువున సిక్కిం బీహార్ అరుణాచల్ ప్రదేశ్ అస్సాం మేఘాలయాల్లో ఈ నెల 12వ తేదీ వరకు భారీ వర్షాలు కురుస్తాయి. **(NSD)**

**ASSAM-FLOOD REVIEW :** Prime Minister Shri Narendra Modi will announce a package for the relief and rehabilitation of flood-hit Assam very soon, said Union Minister of Power, Housing and Urban Affairs, Manohar Lal in Guwahati today. Talking to media persons after Chairing review meetings of